దళిత జాతులవైతాళికుడు

# అంబేడ్కర్



మండవ శ్రీరామమూర్తి
పోలు సత్యనారాయణ

# దళితజాతుల వైతాళికుడు
# అంబేడ్కర్

మండవ శ్రీరామమూర్తి ✦ పోలు సత్యనారాయణ

జయంతి పబ్లికేషన్స్
కారల్‌మార్క్స్ రోడ్డు, విజయవాడ - 520 002.

# DALITHA JAATHULA VAITHAALIKUDU AMBEDKAR

By :

**Mandava Sri Rama Murthy**

B.A., B.L., D.C.R.S.

&

**Polu Satyanarayana**

M.A., L.L.B.,

**JAYANTHI PUBLICATIONS**

ESTD : 1955.

KARL MARX ROAD,

VIJAYAWADA - 520 002.

Ph : **2577828.**

Mobile : **8978261496**

Edition :

**December - 2011**

PRICE : **F 40-00**

DTP :

**SRI SRINIVASA GRAPHICS**

Ph : 9440397989

Printers :

**NAGENDRA ENTERPRISES**

SURYARAO PET,

VIJAYAWADA - 520 002.

# పదండి ముందుకు....


బాల్యం, విద్యార్థి దశ ------------------ 13

బరోడా సంస్థానంలో తొలి ఉద్యోగం --------- 18

విదేశాల్లో ఉన్నత విద్య ----------------- 20

బరోడా సంస్థానంలో రెండో ఉద్యోగం -------- 23

బొంబాయిలో అధ్యాపక జీవితం ------------ 24

నిమ్నజాతుల సాంఘిక దాస్య విముక్తికి పోరాటం - 28

బొంబాయి శాసనసభా సభ్యత్వం ----------- 30

సైమన్ కమిషన్‌తో సంప్రదింపులు ----------- 34

రౌండ్‌టేబిల్ సమావేశాల్లో ప్రాతినిధ్యం -------- 36

ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థాపన ----------- 42

కుల వ్యవస్థ నిర్మూలనపై ఉపన్యాసం --------- 44

కాంగ్రెస్ ప్రభుత్వాలపై విమర్శ -------------- 53

వైస్రాయి కార్యనిర్వాహక వర్గంలో సభ్యత్వం ----- 56

కేంద్ర ప్రభుత్వంలో సభ్యత్వం ------------- 58

రాజ్యాంగ రచన --------------------- 62

ఎన్నికల్లో పోటీ ---------------------- 70

బౌద్ధమత స్వీకారం -------------------- 71

అంతిమ యాత్ర --------------------- 76

అంబేడ్కర్ ఏమి సాధించాడు ? ------------ 77

అంబేడ్కర్ జీవితంలో ప్రధాన ఘట్టాలు -------- 83

అంబేడ్కర్ రచనలు, అంబేడ్కర్ మీద రచనలు --- 86

# 1

# బాల్యం, విద్యార్థి దశ

మహారాష్ట్రంలోని కొంకణ ప్రాంతం భారతదేశంలో ప్రసిద్ధి చెందిన ప్రదేశం. ఎంతోమంది విజ్ఞానవేత్తలు, స్వాతంత్ర్య యోధులు పుట్టినచోటు. కొంకణ ప్రాంతములో అంతర్భాగమైన రత్నగిరి జిల్లాలో ఒక కుగ్రామం అంటవాడ. ఈ గ్రామ నివాసుల్లో ఒక అస్పృశ్యుల జంట రాంజీ మాలోజి సక్వాల్, భీమాబాయి. ఈ దంపతులకు పుట్టిన ఆఖరిబిడ్డ అంబేద్కర్ 14వ సంతానం. రాంజీ మాలోజీ సక్వాల్ మధ్యభారత్‌లో మౌ అనే చిన్న నగరంలో మిలటరీ సుబేదారుగా పనిచేస్తున్నప్పుడు అంబేద్కర్ పుట్టాడు (1891 ఏప్రిల్ 14న). అంబేద్కర్, తల్లి భీమాబాయి గర్భంలో ఉన్నప్పుడు ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. సంసార బంధాలపై విసిగి వేసారి సన్యాసాశ్రమం స్వీకరించిన రాంజీ బంధువు ఒకాయన మౌ పట్టణానికి వచ్చాడు. పట్టణానికి వచ్చిన బంధువును రాంజీ తన యింటికి తీసుకువచ్చి గౌరవ మర్యాదలు చేశాడు. ఇంటిని విడిచి వెడుతూ ఆ సన్యాసి గర్భవతిగా వున్న రాంజీ భార్య భీమాబాయిని చూసి ఆమెకు కలగబోయే పధ్నాలుగవ సంతానము, ఆఖరు సంతానం అనీ, మగబిడ్డ పుట్టి భవిష్యత్తులో పెద్దవాడవుతాడని, పేరు ప్రఖ్యాతులు పొందుతాడని, కీర్తి చంద్రికలు వెదజల్లుతాడని చెప్పాడు. సన్యాసి చెప్పిన మాటల మీద నమ్మకంతో పుట్టబోయే బిడ్డకోసం అత్యంతాసక్తితో భక్తిగీతాలు పాడుకొంటూ కాలం గడిపారట.

అంబేద్కర్ పుట్టిన రెండేళ్ళకే ఆయన తండ్రి మిలిటరీ ఉద్యోగం నుండి రిటైరై భార్యాపిల్లలతో మహారాష్ట్రం వచ్చి పబ్లిక్ వర్క్స్ శాఖలోని ఒక చిన్న ఉద్యోగంలో సతారాలో స్థిరపడ్డాడు. సంపాదన తక్కువై, బాధ్యతలు ఎక్కువై రాంజీ పెక్కు కష్టాలకు లోనయ్యాడు. ఈ కష్టాల పర్వంలోనే అంబేద్కర్ ప్రాథమిక విద్య ప్రారంభమైంది. 1900 సంవత్సరంలో సతారాలోని ప్రభుత్వ పాఠశాలలో మొదటి తరగతిలో చేరిన అంబేద్కర్‌కు మొదట ఎదురయింది, అస్పృశ్యతా పెనుభూతం, అంటరానితనపు పిశాచం. చిరుప్రాయంలోనే నలుగురికి దూరంగా ఉండవలసిన వాడుగా, పలువురితో మాట్లాడలేనివాడుగా ఉండిపోవలసి వచ్చింది. ఆర్థిక ఇబ్బంది, సాంఘిక అసమానత బాల్యంలోనే చెరగని ముద్రవేశాయి.

అంబేద్కర్‌కు ఆరేళ్ళ వయస్సు రాగానే తల్లిని పోగొట్టుకొని మానసికంగా నిస్సహాయుడయ్యాడు. తల్లి పోయే నాటికి అంబేద్కర్‌కు తండ్రి, ఇద్దరు అన్నలు, ఇద్దరు అక్కలు

మాత్రమే మిగిలారు. అక్కలు పెళ్ళిళ్ళయి అత్తవారింటికి వెళ్ళినా, అప్పుడప్పుడు వచ్చి చిట్టి తమ్ముడు బాగోగులను చూస్తుండేవారు. తల్లిలేని లోటును వారు కొంత తీర్చేవారు. భార్యా వియోగంతో రాంజీలో దైవచింతన పెరిగింది. పిల్లలకు భజన గీతాలు, భక్తిప్రబోధాలు వినిపిస్తుండేవాడు. భజనవల్ల మోక్షం పొందినా, పొందకపోయినా పిల్లలకు సత్ప్రవర్తన, క్రమశిక్షణ ఏర్పడ్డాయి.

## పేరు మార్పు

సతారా ప్రభుత్వ పాఠశాలలో చేరినప్పుడు అంబేడ్కర్ పేరు భీమారాంజీ అంబావడేకర్. అసలు పూర్తిపేరు భీమారావ్‌రాంజీ అంబావడేకర్. కానీ స్వగ్రామమైన అంబవడె పేరున పిల్చుకోవటానికి ఇష్టపడటంవల్ల, భీమారావ్‌రాంజీ అంబవడె అనే పేరు నిలిచిపోయింది. సతారా పాఠశాలలో అంబేడ్కర్ పేరుగల ఒక ఉపాధ్యాయుడు అంబవడెమీద అత్యంత ఆసక్తి చూపిస్తు, అనురాగాన్ని ప్రకటించేవాడు. ఆకలిదప్పులను కూడా తీరుస్తుండేవాడు. అంబేడ్కర్‌మీద తనకున్న ప్రేమానురాగాల ఫలితంగా అంబవడె తనపేరు అంబేడ్కర్‌గా చెప్పుకొనేవాడు. తర్వాత అంబవడె, అంబేడ్కర్‌గానే లోకానికి తెలిశాడు. అంబేడ్కర్ అనే మాటను తెలుగులో ఉచ్చారణ సౌలభ్యం కోసం అంబేద్కర్‌గానే కొందరు పిలుస్తున్నారు.

## వర్ణ వ్యవస్థ సంకెళ్ళలో

ప్రాథమిక విద్యను పూర్తికాగా మాధ్యమిక విద్యార్జన స్థాయికి చేరగానే అంబేడ్కర్ హిందూజాతిలోని సంకుచితత్వాన్ని మొదటిసారిగా రుచి చూశాడు. వర్ణ వ్యవస్థ సంకెళ్ళు మనుషులను ఎలా బందీలుగా చేశాయో తెలుసుకున్నాడు. అగ్రవర్ణాల పిల్లలతో కలిసి కూర్చోటానికి వీలులేదు. వారితో కలిసి మెలిసి ఆడుకుంటానికి వీలులేదు. కొందరు అధ్యాపకులు కూడా అంబేడ్కర్‌ని అంటేవారు కాదు. చివరికి ఏమీ అడిగేవారు కూడా కాదు. తాకితే, మాటలాడితే తాము మైలపడతామని భయపడేవారు. విద్యార్థిగా తోటి విద్యార్థులకున్న అవకాశాలను, సదుపాయాలను స్వాతంత్ర్యాన్ని అనుభవించలేకపోయాడు. తక్కువ కులంలో పుట్టడం తన తప్పు కాకపోయినా, ఆనాడు తక్కువ కులాలనుభవించే అన్ని కష్టాలకు అంబేడ్కర్ గురి కావలసి వచ్చింది. విద్యార్థి దశలో అనుభవించిన రెండు మూడు సంఘటనలు అంబేడ్కర్ జీవితంపై చెరగని ముద్రవేశాయి. ఒకనాడు తన సోదరునితో కలసి దూర గ్రామానికి పోతుండగా మధ్యలో దాహం వేసింది. వారు వెంటనే దగ్గరలో వున్న ఇంటికి వెళ్ళి త్రాగడానికి నీళ్ళు యివ్వమని అర్థించారు. సంపన్న గృహస్థులైన ఇంటివారు అంబేడ్కర్, అతని సోదరుడు మహర్ కులస్తులని తెలియగానే కోపోద్రిక్తులై త్రాగడానికి నీరు ఇవ్వకపోవడమేగాక, దగ్గరలోనున్న మురికి గుంటలోని

నీటిని త్రాగమన్నారు. దప్పికతో బాధపడుతూ వారు కొంతదూరం వెళ్ళాక ఒక ఎద్దులబండి కన్పించింది. బండివానితో బేరమాడి దానిలో ప్రయాణం సాగించారు. బండివాడు, కొంతదూరం పోయిన తర్వాత మీ కులమేమిటని ప్రశ్నించాడు. మహర్ కులస్తులని తెలియగానే బండివాడు వారిని క్రిందకునెట్టి కాలినడకన పొమ్మన్నాడు. అటు దాహంతో, ఇటు అవమానంతో భరించలేక బండివాడితో "అయ్యా, మీ బండి ఎలాగూ మైలపడింది కదా! మమ్మల్ని గమ్యానికి చేర్చండి. మీకివ్వవలసిన బాడుగకు రెండింతలు యిస్తాం. కావాలంటే బండిని మేమే తోలుకుపోతాం. మీరు దీనిని తాకకుండా దీని వెంట రండి" అన్నారు. బండివాడు దానికి అంగీకరించి వారిచేత బండి తోలించాడు. ఈ దుర్భర సంఘటనలు అంబేద్కర్‌ను ఎంతో కలవరపెట్టాయి. ఆత్మాభిమానాన్ని దెబ్బతీశాయి.

మరొక సంఘటన కూడా అంబేద్కర్‌ను ఆందోళన పరచింది. ఒకనాడు ఒక మంగలి దగ్గరకు వెళ్ళి క్రాఫ్ చేయమన్నాడు. మంగలి వెంటనే మహర్ కులస్తులను తాకనన్నాడు. పైగా కోపగించుకొని ఏవగించుకున్నాడు. అదే మంగలి బర్రెదూడలకు పెరిగిన వెంట్రుకలను కత్తిరించడానికి వెనుకాడలేదు. జంతువుల కన్నా నీచంగా, హీనంగా మానవులను చూసే హిందూ సాంఘిక వ్యవస్థ పరిస్థితిని తలచుకొని చింతించాడు. సమాన మానవులను అవమానంగా చూసే హిందూ సమాజ వ్యవస్థ మారందే భారతదేశానికి మోక్షం లేదనే భావం అంబేద్కర్‌లో మొలకెత్తింది.

## అస్పృశ్యులకు సంస్కృతం నేర్పకపోవటం

పాఠశాల విద్యార్థిగా అంబేద్కర్ దుర్భర జీవితాన్ని గడిపారు. అగ్ర వర్ణస్తులు బెంచీలపై కూర్చుని పాఠాలు వింటే, అంబేద్కర్ నేలపై కూర్చుని పాఠాలు వినాల్సి వచ్చింది. ఆట, పాటలతో తోటి విద్యార్థులతో కలిసి వుండటానికి అవకాశం వుండేది కాదు. అందరూ అస్పృశ్యుడు, అంటరానివాడని ఈసడించుకొనేవారు. మహర్ కులస్తులకు, ఇతర అల్ప కులస్తులకు అధ్యాపకులు సంస్కృతం నేర్పేవారు కాదు. సంస్కృతానికి సంస్కృతి కావాలని, అది ఉన్నత కులాల వారికేగాని నిమ్న కులాలవారికి వుండదనే ఛాందస భావం అంబేద్కర్‌ని సంస్కృతం నేర్చుకోకుండా చేసింది.

సంస్కృతం నేర్చుకోవాలనే కుతూహలం వున్నా, పండితుల గుడ్డి నమ్మకం వల్ల రెండవ భాషగా పర్షియన్ భాష నేర్చుకోవలసి వచ్చింది. ఉపాధ్యాయులు అంబేద్కర్ పుస్తకాలను కూడా ముట్టుకునేవారు కాదు. ఒకసారి ఒక ఉపాధ్యాయుడు ఒక లెక్క యిచ్చి దాన్ని బోర్డుమీద చేసి చూపమని విద్యార్థులను ఒక్కొక్కరినే అడిగాడు. అడిగిన వారందరూ తమకు రాదన్నారు. ఆఖరిసారిగా అంబేద్కర్ చేయగలడనే నమ్మకంతో ఉపాధ్యాయుడు అతన్ని పిలిచి చెయ్యమన్నాడు. అంబేద్కర్ అమితానందంతో ఆ లెక్క చేయడానికి బోర్డు దగ్గరకు పోవడం ప్రారంభించాడు.

ఇది చూసిన విద్యార్థులు బోర్డు వెనక దాచిపెట్టిన తమ భోజనాలు మైలపడతాయనే భయంతో పెద్దగా గోలపెట్టారు. అవమానాన్ని భరించలేక, బాధ పడినా చేసేది ఏమీ లేక మౌనం వహించి ఊరుకున్నాడు అంబేడ్కర్.

ఆనాటి పరిస్థితులను ఎదిరించే స్థితిలేని అధ్యాపకుడు తనలో తాను బాధపడి అంబేడ్కర్ వైపు జాలిగా చూడటం తప్ప మరేమీ చేయలేకపోయాడు. ఈ అధ్యాపకుని పేరు అంబేడ్కర్. ఇతనిపట్ల గౌరవసూచకంగానే అంబవడెకర్, అంబేడ్కర్‌గా తన పేరును మార్చుకున్నట్లు లోగడ తెలుసుకున్నాం. ఈ ఉపాధ్యాయుడు అంబేడ్కర్ బాగా చదువుకొని పైకి రావాలని కోరుకునేవాడు. తనకు తోచిన చిన్నపాటి సహాయాలు చేసినా, తన చుట్టూ వున్న హిందువుల ఆచార వ్యవహారాలను, కట్టుబాట్లను దాటి అంబేడ్కర్‌కు పెద్ద అండగా నిలవలేకపోయాడు.

## బొంబాయి ప్రయాణం

సతారాలో 5వ క్లాసులో వున్నప్పుడు అంబేడ్కర్ తండ్రి తన ఉద్యోగం వదిలాడు. ఉద్యోగ అన్వేషణకు, కొడుకు చదువు కోసం అంబేడ్కర్ తండ్రి సతారా వదిలి బొంబాయి చేరుకున్నాడు. సువిశాల ప్రదేశం, నాగరీకరణ ఎక్కువగల ప్రాంతం కావటం వలన బొంబాయి అంబేడ్కర్‌కు కొంత స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవటానికి అవకాశం కల్పించింది. సతారాలో ఇతరులతో కలిసి తిరగటానికి, ఆటలు ఆడుకోవటానికి వీలుండేది కాదు.

బొంబాయిలో తనకు ఇష్టమయిన క్రికెట్ ఆటను ఇతర పిల్లలతో కలిసి ఆడుకునేవాడు అంబేడ్కర్. బొంబాయి చేరిన వెంటనే తండ్రికి ఉద్యోగం దొరకక తనకు వచ్చే 50 రూపాయల పింఛను మీదనే కుటుంబాన్ని పోషించవలసి వచ్చింది. అంబేడ్కర్‌ను ఎలిఫిన్‌స్టన్ పాఠశాలలో చేర్పించి, అంబేడ్కర్ సోదరుడయిన ఆనందరావును చదువు మాన్పించాడు రాంజీ.

## తొలి అభినందన

తనకు లభించిన అమూల్యమయిన అవకాశాన్ని వుపయోగించుకొని దీక్షతో చదువు సాగించి 1907లో మెట్రిక్ పాసయ్యాడు అంబేడ్కర్. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడు కాకపోయినా ఆ రోజుల్లో మెట్రిక్ ప్యాస్‌కావడం నిమ్న కులస్తులలో పెద్ద విశేషం. బొంబాయిలోని దళిత జాతులలో పట్టరాని సంతోషం వెల్లివిరిసింది. ఘనంగా సన్మానించాలనే ఉద్దేశ్యంతో అంబేడ్కర్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. అభినందన సభకు సంఘ సంస్కర్త యస్.కె. బోలె అధ్యక్షత వహించారు.

అంబేద్కర్ గురువు, శివాజీ చరిత్ర రచయిత కృష్ణారావు అర్జున్ కెలుస్కర్ ఆ సన్మానసభలో అంబేద్కర్ కార్యదీక్షను, పఠనాసక్తిని ఎంతగానో కొనియాడి అంబేద్కర్‌కు "గౌతమబుద్ధ జీవిత చరిత్ర" పుస్తకం ప్రతిని బహూకరించాడు.

అంబేద్కర్ జీవితాన్ని అమితంగా ప్రభావితం చేసిన బుద్ధుని జీవితాన్ని గురించి అంబేద్కర్ ఈ పుస్తకం ద్వారానే వివరంగా తెలుసుకున్నాడని భావించవచ్చు. బౌద్ధమత స్వీకారానికి కూడా ఒక రకంగా ఇది నాంది.

## వివాహం

విద్యార్థిగా వున్నప్పుడే అంటే 14వ ఏటనే అంబేద్కర్‌కు వివాహమయింది. భార్య రమాబాయికి అప్పుడు 9 ఏళ్ళు. ఇది ఒక రకంగా బాల్య వివాహం. పై చదువుకు పోకముందే కొడుక్కి పెళ్ళి చెయ్యాలనే రాంజీ నిర్ణయమే ఈ బాల్యవివాహానికి కారణం. వివాహానంతరం ఎలిఫిన్‌స్టన్ కళాశాలలో ప్రవేశించి 1912లో బి.ఎ. పరీక్ష పాసయ్యాడు. కళాశాల చదువుకై అంబేద్కర్‌కు బరోడా మహారాజు శాయాజీరావు నిమ్నజాతుల విద్యార్థులకు ఉన్నత విద్యకై ఇచ్చే 25 రూపాయల నెలసరి ఉపకార వేతనం లభించింది. కెలుస్కర్ ఉపాధ్యాయుని సహకారంతో అంబేద్కర్‌కు ఈ ఉపకార వేతనం లభించింది. బరోడా మహారాజు ఇచ్చే ఉపకారవేతనం లభించక పోయినట్లయితే అంబేద్కర్‌కు విద్య ముందుకు సాగేదికాదు.

సంఘ సంస్కరణాభిలాషి అయిన బరోడా మహారాజు అంబేద్కర్‌కు చేసిన ఆనాటి సహాయం భారత నిమ్నజాతుల చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగింది. ✲

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1899**

* * *